క్లుప్తంగా

ముత్యాలమ్మను దర్శించుకున్న ఎస్పీ



ఆలయం వెలుపల ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

చిల్లకూరు: తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ముత్యాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆయన వెంట ఆలయ ఈఓ నవీన్ కుమార్ ఉన్నారు.

పాఠశాల తనిఖీ

దొరవారిసత్రం: వేణుంబాకం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ కృష్ణయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఆయన పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు.

సద్వినియోగం చేసుకోండి

రాపూరు: జగనన్న ఆరోగ్యసురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వేపినాపి ప్రాథమిక వైద్యశాల వైద్యుడు సూర్యధర్మేంద్ర అన్నారు. సంక్రాంతిపల్లిలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు వెంకటేశ్వర్లు, షాహీనా, గురవయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కోట: కోట పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం తాగునీటి చలివేంద్రాన్ని ఎంపీడీఓ శంకరయ్య ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పంచాయతీ కార్యాలయానికి వచ్చే వారు దాహం తీర్చుకునేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు సిబ్బందిని అభినందించారు. కోటలో జనం రద్దీగా ఉండే ప్రదేశాల్లోకూడా ఏర్పాటు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో మంగళవారం చలివేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు ప్రారంభించారు. డీటీ మస్తానయ్య, ఆర్ఐ రమ్యస్వాతి పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

వెంకటగిరిరూరల్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశం, 6,7,8 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ, ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఏపీఆర్ఎస్ క్యాట్ 2024, ఏపీఆర్‌జేసీ అండ్ డీసీసెట్ 2024 ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 5వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ శారదాబాయ్ చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

చోరీ సొత్తు రికవరీ

తడ: నాలుగు రోజుల వ్యవధిలోనే చోరీ కేసును ఛేదించి నిందితున్ని అదుపులోకి తీసుకుని సొత్తు రికవరీ చేసినట్లు ఎస్ఐ నరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలోని కారిజాత పంచాయతీ పాములమిట్ట గ్రామానికి చెందిన బూదురు జానకి ఇంట్లో మార్చి 28వ తేదీన కుమార్తె పెళ్లి కోసం తెచ్చి పెట్టుకున్న 12 సవర్ల నగలు చోరీకి గురయ్యాయి. భార్యాభర్తలు పనులకు బయటకు వెళ్లిన సమయంలో నిందితులు పట్టపగలే ఇంట్లోకి చొరబడి నగలు చోరీ చేశారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ ప్రారంభించిన పోలీసులు బాధితుల ఇంటి సమీపంలో ఉండే వెట్టి మునిప్రకాష్ చోరీ చేసినట్లు గుర్తించి గాలింపు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడు మునిప్రకాష్ మంగళవారం సూళ్లూరుపేట చెంగాళమ్మ గుడి సమీపంలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. దీంతో నిందితుడు చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో చోరీకి గురైన సొత్తు మొత్తాన్ని రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు.

మా ఉసురు తగులుతుంది

శాపనార్థాలు పెడుతున్న పింఛనుదారులు
చంద్రబాబుపై సర్వత్రా ఆగ్రహం

ఇన్నాళ్లూ ఒకటో తేదీనే ఇంటికొచ్చి వలంటీర్లు పింఛన్లు ఇచ్చి వెళ్లేవాళ్లు. ఈనెల నుంచి వలంటీర్లు ఇచ్చేదానికి వీల్లేదంట. చంద్రబాబే దీనికి కారణమని చెబుతున్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు పింఛన్ల కోసం ఎన్ని బాధలు పడినామో!..జగన్ వచ్చినాక ఆ బాధలన్నీ తీర్చినాడు. మాలాంటి వాళ్లను ఓటే ఇంటి వద్ద వేయమంటుంటే, వలంటీర్లు ఇంటికే వచ్చి పింఛన్లు ఇస్తాంటే చంద్రబాబుకు ఎందుకు కడుపుమంట, అయనకు మా ఉసురు తగులుతుంది. అన్ని నియోజకవర్గాల్లోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు శాపనార్థాలు పెడుతున్నారు.

మా శాపనార్థాలు తగులుతాయి...



ప్రతినెలా ఇంటికొచ్చి పింఛన్ అందించే వలంటీర్‌ను చంద్రబాబు తన నీచమైన ఆలోచనతో అడ్డుకున్నాడు. ఫలితంగా మా ఉసురు తప్పక తగులుతుంది. మా ఊరు నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయానికి ఎలా వెళ్లి పింఛన్ తెచ్చుకోవాలి. నీ ప్రభుత్వంలో మేము పడ్డ కష్టాలు చాలు నాయనా.. మళ్లీ అలాంటి కష్టాలు మాకొద్దు..

కల్లగుంట అచ్చమ్మ , గొల్లపాళెం

పాత కష్టాలు మళ్లీ వచ్చాయి..



ఒకటో తేదీన నిద్రలేపి పింఛన్ ఇచ్చే వలంటీర్‌ని రానివ్వకుండా అడ్డుకున్నాడు చంద్రబాబు. మేము సుఖంగా ఉండడం చంద్రబాబుకు ఇష్టంలేదు. మళ్లీ పాత రోజులు తీసుకొచ్చాడు. పేదలను ఇబ్బంది పెట్టే చంద్రబాబుకు నా ఉసురు తగులుతుంది. నా మనవుడు జగన్‌ను చూసి నేర్చుకో చంద్రబాబు.. పేదలంటే ఏమిటో తెలుస్తుంది.

బందిలి నాగమ్మ, గొల్లపాళెం

మూడు కిమీలు ఎలా వెళ్లాలి



ఎన్నికలు వచ్చాయని ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చే వలంటీర్లను చంద్రబాబు నిలిపి వేయించడం ఏందయ్యా. మేము ఈ నెల పింఛన్ తీసుకోవాలంటే మూడు కిమీ దూరంలో ఉన్న కడివేడు సచివాలయం వెళ్లాలి. మా ముసలోళ్ల మీద చంద్రబాబుకు ఎందుకింత కక్ష తెలియడంలేదు. మా ఉసురు తగులుతుంది.

కరకంబాడి శాంతమ్మ, కమ్మవారిపాళెం

పక్షవాతంతో ఎలా వెళ్లాలి ..



పక్షవాతం వచ్చింది. మంచంలోనే ఉంటున్నా. ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చే వలంటీర్లను చంద్రబాబు అడ్డుకున్నాడని తెలిసింది. మాలాంటి వాళ్ల ఓటు ఇంటి నుంచి వేసేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. అలా ఓటు వేసే వాళ్లకి ఇంటి కాడే పింఛన్ ఇస్తే తప్పేంటి.

యానం వెంకటయ్య, తిప్పగుంటపాళెం

ఇంటికొచ్చి ఇస్తే తప్పేంటి..



ప్రతినెలా జగన్‌మోహన్‌రెడ్డి వల్ల వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చేవారు. టీడీపీ ప్రభుత్వంలో వున్న పింఛన్ కష్టాలను జగన్ ప్రభుత్వం తీర్చింది. మాలాంటి వాళ్లకు ఇంటివద్దే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నప్పుడు , నెల నెలా ఇంటికొచ్చి పింఛన్ ఇస్తే తప్పేంటి చంద్రబాబు. మా ఉసురు తగులుతుంది.

పున్నేపల్లి రాగమ్మ, మానమాల

మా కడుపు కొడుతున్నారు..



మనవడు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక ప్రతినెలా 1వ తేదీ ఇంటికే వచ్చి వలంటీర్లు అందిస్తున్నారు. ఎన్నికల కోడ్‌తో చంద్రబాబు దీన్ని అడ్డుకోవడం దారుణం. సచివాలయాలకు వెళ్లి మాలాంటివోళ్లు తీసుకోలేం. మాలాంటి వృద్ధుల కడుపు కొడితే టీడీపీ, జనసేన పార్టీలు మట్టికొట్టుకుపోతాయి.

ఎస్‌కే బాషా, కోటపోలూరు

చంద్రబాబుకు పుట్టగతులుండవు..



ఈ సారి వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ ఇవ్వరని సచివాలయానికే వెళ్లి తీసుకోవాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇంటికొచ్చే పింఛన్లను ఆపించేశారు. మాలాంటి పేదలను ఇబ్బంది పెట్టడం చంద్రబాబు నీకు మంచిది కాదు. మాలాంటి వారి కోసమే వలంటీర్లు ఇంటికొచ్చి నిద్రలేపి మరీ పింఛన్ ఇచ్చేవారు. మాలాంటి వారిని ఇబ్బందులు పెడుతున్న చంద్రబాబుకు పుట్టగతులుండవు **–కె. మునెమ్మ, చెరుకంద్రిగ**

పండుటాకులకు పింఛన్ కష్టాలు



పింఛన్‌ల కోసం ఆందోళన పడుతున్న వృద్ధులు

వెంకటగిరిరూరల్: ప్రతినెలా 1వ తేదీ వచ్చిందంటే వలంటీర్ వచ్చి అర్హులకు పింఛన్‌లు పంపిణీ చేస్తూ నేనున్నాను అంటూ భరోసాను ఇస్తుండేవారు. ప్రస్తుతం చంద్రబాబు చేసిన కుట్రలకు వలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టడంతో ఆ వృద్ధులు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంటి వద్దకే వలంటీర్లు పింఛన్‌లు తెచ్చి ఇస్తుంటే మాలాంటి ముసలి వాళ్లను ఇబ్బందులు పెట్టాలని ప్రతిపక్ష పార్టీలు కుట్రలు పన్నడం ఎంతవరకు సమంజసమని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్ కోసం అంత దూరం వెళ్లాలా?



చంద్రబాబుపై మండిపడుతున్న పింఛన్‌దారులు

కోట: పింఛన్ తీసుకునేందుకు మూడు కిలోమీటర్లు దూరంలో ఊనుగుంటపాళెంలో ఉన్న సచివాలయానికి వెళ్లాలా అంటూ రుద్రవరం గ్రామస్తులు చంద్రబాబు చేసిన కుట్రపై మండిపడుతున్నారు. మంగళవారం పింఛన్ లబ్ధిదారులంతా ఒక్కచోట చేరి ఆందోళన చేశారు. వృద్ధులను ఏడిపిస్తున్న చంద్రబాబుకు అవ్వాతాతల శాపనార్థాలు తగులుతాయన్నారు.

పచ్చ బ్యాచ్ పాపం పండింది..



వాకాడులో పింఛన్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

వాకాడు: ప్రతినెలా ఇంటికొచ్చి ఆప్యాయంగా పలకరించే వలంటీర్ రాక ఈనెల 1న ఆగిపోయింది. పింఛన్ డబ్బులు చేతికొస్తే మందులు తెచ్చుకోవాలన్న ఆశతో పండుటాకులు వీధుల్లో ఒక చోటకు చేరి పదే పదే రోడ్డుకేసి ఎదురు చూస్తున్నారు. పింఛన్ పంపిణీని అడ్డుకున్న టీడీపీ నాయకులపై అవ్వాతాతలు మండిపడుతున్నారు. వాకాడు గొల్లపాళెం గ్రామంలో రెండో రోజు మంగళవారం కూడా అవ్వాతాతలు పింఛన్ కోసం ఎదురు చూశారు. ఈ దుస్థితిని తీసుకొచ్చిన టీడీపీపై అవ్వాతాతలు, దివ్యాంగులు మండిపడుతున్నారు. శాపనార్థాలు పెడుతున్నారు.

పోలేరమ్మ తల్లీ..పాహిమాం





బంగారు చీరలో ముత్యాలమ్మ మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

- అట్టహాసంగా పోలేరమ్మ జాతర ప్రారంభం
- బంగారు చీరలో దర్శనమిచ్చిన ముత్యాలమ్మ

చిల్లకూరు: ముత్యాలమ్మ జాతర అట్టహాసంగా మంగళవారం ప్రారంభమైంది. తూర్పుకనుపూరులోని పోలేరమ్మగుడి ఆవరణలో పోలేరమ్మ ప్రతిమను మంగళవారం రాత్రి ప్రతిష్ఠించారు. ఆదివారం ప్రారంభమైన ఘటోత్సవం కొమరావారిపాళెం, ఈదలవారిపాళెం, రావులవారిపాళెం మీదుగా తూర్పుకనుపూరుకు మంగళవారం రాత్రి చేరుకుంది. కుమ్మరి ఇంట్లో అమ్మవారి మట్టి ప్రతిమను తయారు చేసిన అనంతరం చాకలి ఇంటికి తరలించారు. అక్కడ ఘటం కుండలు దించుకున్న తరువాత అమ్మవారికి దిష్టి చుక్కపెట్టి గణాచారి అనుమతితో అమ్మణిని నెత్తిపై పెట్టుకుని ఊరేగిస్తూ తీసుకొచ్చి గంగమిట్టపై ప్రతిష్ఠించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

బంగారు చీరలో ముత్యాలమ్మ..

దేవతల్లో అక్క చెల్లెలుగా పిలవబడే ముత్యాలమ్మ సన్నిధిలో చెల్లి పోలేరమ్మకు జరిగే జాతరలో తొలి రోజు ముత్యాలమ్మకు బంగారు చీరను అలంకరించారు.

పక్కాగా ఏర్పాట్లు..

జాతర జరిగే నాలుగు రోజులు భక్తులు లక్షల సంఖ్యలో హాజరు కానుండడంతో దేవదాయశాఖ, పోలీస్ సహా ఇతర శాఖల ఆధ్వర్యంలో పక్కాగా ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు క్యూలో దాతల సహకారంతో వాటర్ ప్యాకెట్లు అందించే ఏర్పాట్లు చేశారు.

భారీ బందోబస్తు..

గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి నేతృత్వంలో గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ఐ ఆంజిరెడ్డి పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి



నేతలతో సమీక్షిస్తున్న మేరిగ మురళీధర్

–నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఈనెల 4న నాయుడుపేటలో నిర్వహించినున్న బస్సు యాత్ర, సిద్ధం సభలను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వైఎస్సార్ సీపీశ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

గూడూరురూరల్: గూడూరులో రేపు సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేపట్టే సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని గూడూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం రాత్రి పార్టీ నాయకులతో బస్సు యాత్రపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం బస్సు యాత్రలో ప్రతి మండలానికి చెందిన పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు నాయుడుపేటలో మేమంతా సిద్ధం బహిరంగ సభ

నాయుడుపేటటౌన్: పట్టణ పరిధిలోని నరసారెడ్డి కండ్రిగ గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో నిర్వహించే మేమంతా సిద్ధం సభ ప్రాంగణం వద్ద జరుగుతున్న పనులను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మంగళవారం ఎమ్మెల్యేతో పాటు నియోజవర్గ పరిధిలోని పలు మండలాల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సైతం నాయుడుపేటలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

దొరవారిసత్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంగళవారం మైలాంగం గ్రామంలో సమావేశం నిర్వహించారు. సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ 4న నాయుడుపేటలో నిర్వహించే బహిరంగ సభ, బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, నేతలు రమరణారెడ్డి, మునస్వామినాయుడు, గోపిరెడ్డి, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ



వెంకటరామరాజుపేటలో నేతల ప్రచారం



దక్కిలిలో నేతల ప్రచారం



కోటూరుపాడులో నేతలు

కలువాయి: వెంకటరామరాజుపేట, చింతలపాళెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెలే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, సర్పంచ్ వెంకటసుబ్బమ్మ, నేతలు కృష్ణయ్య, రమణయ్య, ముత్యాలయ్య, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: సంగనపల్లి, బ్రాహ్మణపల్లిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు ఆర్ చిరంజీవి, డీపీ యాదవ్, నేతలు డి. రవీంద్రారెడ్డి, ఎం నారాయణరెడ్డి, వి. శ్రీనివాసులు, జి.శ్రీనివాసులురెడ్డి, జి.వెంకటస్వామి, జి.కృష్ణయ్య, గురవయ్య, బి.రమేష్‌రెడ్డి, ఎన్ వేణునాయుడు,కే వేణగోపాల్, పి. రామారావు, నాగభూషణరెడ్డి, సుధాకర్, రవి, వెంకటాద్రి పాల్గొన్నారు.

రాపూరు: కోటూరుపాడు, మసీదుపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, నేతలు మధుసూధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, హరనాథ్‌రెడ్డి,రమణారెడ్డి, వరబాబు పాల్గొన్నారు.

సైదాపురం: అన్నంరాజుపల్లి, చీకవోలు గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రవికుమార్ యాదవ్,, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జి.శ్రీనివాసులురాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్ వెంకటయ్య, వైస్ ఎంపీపీ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ వెంకటరమణయ్య, నేతలు దాసరిరాజు శంకర్‌రాజు, రామ్‌గోపాల్‌రెడ్డి,మోహన్ రావు, శంకర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరిరూరల్: వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతి పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. పంజాం, కమ్మపల్లి, లింగమనాయుడు పల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించి పలువురి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను పరామర్శించారు.



నేతల ప్రచారం



రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న గ్రామస్తులు

కిలివేటితో..



ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిసిన సన్యాసిరావు

నాయుడుపేటటౌన్: శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన కారు డ్రైవర్ గొల్ల సన్యాసిరావు సీఎం జగన్‌మోహన్ రెడ్డి వీరాభిమాని. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన జగనన్నను తిరిగి సీఎంగా చూడాలనే తలంపుతో సన్యాసిరావు బీఎండబ్ల్యూ బైక్ కొనుగోలు చేసి ప్రభుత్వ నవరత్నాల పేరుతో ఉన్న స్టిక్కర్లు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలను అమర్చుకుని రాష్ట్రం మొత్తం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం నాయుడుపేటకు చేరుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. సన్యాసిరావును ఎమ్మెల్యే కిలివేటి అభినందిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్యాసిరావు బైక్ ప్రచారయాత్ర వృథా కాదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సన్యాసిరావు మాట్లాడుతూ 30 రోజుల కిందట శ్రీకాకుళం నుంచి ప్రారంభించిన బైక్ యాత్రలో ఇప్పటికి 90 నియోజవర్గాలు పూర్తిచేసినట్లు తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు అపూర్వంగా ఆహ్వానిస్తూ జగనన్నకు జేజేలు పలుకుతున్నట్లు తెలిపారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

కోట: ఇంటివద్దనే ఉంటూ చుట్టుపక్కల ఉన్న వారికి సేవలందిస్తూ కుటుంబ సభ్యుల్లా కలసిమెలసి ఉండే తమపై విషపురాతలు, అక్కసు వెల్లగక్కుతూ దుష్ప్రచారం చేస్తుండడాన్ని నిరసిస్తూ మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నామని కొత్తపట్నం సచివాలయ వలంటీర్లు తెలిపారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ పేరుతో మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ ప్రస్తుత ఎన్నికల కమిషన్‌కు వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలు అందించకూడదని ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికల కమిషన్ వలంటీర్లపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో వలంటీర్లు తమ పరిధిలోని పేదలకు కనీసం పింఛన్ కూడా ఇవ్వలేకపోతున్నామని మనస్తాపం చెందినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కోట మండలం కొత్తపట్నం సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 14 మంది వలంటీర్లు ఎంపీడీఓ శంకరయ్యకు రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వలంటీర్ వ్యవస్థపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. అలాంటి వారికి ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు

ఎన్నికల నిర్వహణపై అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు

గూడూరురూరల్: జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తిరుపతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. తహసీల్దార్ కరుణ్‌కుమార్, ఎంపీడీఓ రాజశేఖరరావు, రెవెన్యూ, బీఎల్ఓలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

నాయుడుపేటలో పోలీసుల కవాతు



నాయుడుపేటటౌన్: ఎన్నికల్లో నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు. పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించారు. నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకు కవాతు జరిపినట్లు పేర్కొన్నారు.